

# వరికపూడిసెల పల్నాడుకు ఓ వరం

## ఎత్తిపోతలకు నేడు సీఎం జగన్ శంకుస్థాపన

• ఆరు దశాబ్దాల చిరకాల స్వప్నం సాకారం • పల్నాడు, ప్రకాశం జిల్లాలు సస్యశ్యామలం • ఏడు గ్రామాల పరిధిలో 24,900 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు • 20 వేల మంది జనాభాకు తాగునీరు • పూర్తిగా పైప్‌లైన్ల ద్వారా నీరందించే తొలి ప్రాజెక్టుగా వరికపూడిసెల ప్రాజెక్టు • రూ.340.26 కోట్లతో ఎత్తిపోతల తొలిదశ పనులు

**అమరావతి, ఉమ్మడి గుంటూరు ప్రభన్యూస్ బ్యూరో:** దశాబ్దాల కాలంగా వెనుకబాటుతనం అనుభవిస్తున్న పల్నాడు ప్రాంతాన్ని సుభిక్షంగా మార్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి.. పాలకుల నిర్లక్ష్యం.. పార్టీల చిన్నచూపు..నేతల స్వార్థం వెరసి పల్నాడు ప్రాంతానికి శాపంగా పరిణమించాయి..అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధిపై దృష్టిసారించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పల్నాడు, ప్రకాశం జిల్లా వాసుల ఆరు దశాబ్దాల చిరకాల స్వప్నంగా మిగిలిన వరికపుడిసెల ఎత్తిపోతల పథకానికి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వటంతో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయి.. పల్నాడు ప్రాంతగ్రామాలు కృష్ణానది ఒడ్డున ఉన్నప్పటికీ గుక్కెడు మంచినీటి సాగునీటికి తహతహలాడే పరిస్థితులు నెలకొన్నాయి.. ఈ నేపథ్యంలో వరికపుడిసెల లిఫ్ట్ ఓ వరంగా మారనుంది. పల్నాటిసీమ రూపురేఖలు మారుస్తూ అడుగులు వేస్తున్న ప్రభుత్వం వరికపుడిసెల పనులకు అంకురార్పణ చేయటంతో మారుమూల గ్రామాలకు సైతం దాహార్తి తీరునుంది. పల్నాడు జిల్లా మాచర్ల వద్ద వరికపూడిశెల ఎత్తిపోతల పథకం పనులను బుధవారం ముఖ్యమంత్రి జగన్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజల వరప్రదాయిని కానున్న ఈ ప్రాజెక్టుకు ... రూ.340.26 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి కీలక అటవీ, పర్యావరణతో పాటు అన్ని అనుమతులు సాధించి నేడు పనులు ప్రారంభం కానుండటంతో పల్నాడు ప్రాంత ప్రజలు హర్షాతిరేకాన్ని వ్యక్తం చేస్తున్నారు. రూ.340.26 కోట్ల వ్యయంతో వెల్దుర్తి, ఉప్పలపాడు, గొట్టిపాళ్ల, సిరిగిరిపాడు. బొదిలవీడు, గంగలకుంట, కండ్లకుంట గ్రామాల పరిధిలో 24,900 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 20 వేల మంది జనాభాకు తాగునీటిని ఈ పథకం ద్వారా అందించనున్నారు. రాష్ట్రంలో పూర్తిగా పైపులైన్ల ద్వారా నీరందించే తొలి ప్రాజెక్ట్ వరికెపూడిశెల నిలుస్తోంది. నాలుగు పంపుల ద్వారా 281 క్యూసెక్కుల నీటి సరఫరా.. 1.57 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 7 గ్రామాల్లోని 24.900 ఎకరాలకు సాగు నీరు.. 20,000 మంది జనాభాకు తాగునీరు అందించాలనేదే లక్ష్యం కాగా ఇప్పటికే అటవీ ప్రాంతంలో పంప్ హౌస్ నిర్మాణానికి నేషనల్ బోర్డ్ ఆఫ్ వైల్డ్ లైఫ్, అటవీ, పర్యావరణ విభాగాల నుండి కీలకమైన అనుమతులు లభించాయి. ఈ పథకం ద్వారా కృష్ణా నది జలాలను మళ్లించి వెనుకబడిన మెట్ట ప్రాంతాల ప్రజల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ ఏడాది మే 19న వన్యప్రాణి సంరక్షణ, ఈనెల 6వ తేదీన అటవీ, పర్యావరణ అనుమతులతో అన్ని అడ్డంకులు తొలగి పనుల ప్రారంభానికి ప్రాజెక్టు సిద్ధమైంది. వెనుకబడిన పల్నాటి సీమ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు భవిష్యత్ తరాలకు అండగా నిలవనుంది. ప్రజలకు పాలన మరింత చేరువ చేస్తూ పాలనా వికేంద్రీకరణ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా జిల్లాల పునర్వ్యస్థీకరణతో పల్నాడును కొత్త జిల్లాగా ప్రకటించి అభివృద్ధి ఫలాలు అందించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఇప్పటికే పిడుగురాళ్ల మండలం కామేపల్లిలో రూ. 500కోట్లతో 47.53 ఎకరాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు కాగా నాడు - నేడు క్రింద 32 పీహెచ్ సీల ఆధునికీకరణ.. కొత్తగా 7 పీహెచ్‌సీ భవనాల నిర్మాణం చేపట్టారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం వంకాయలపాడు రూ.200 కోట్లతో గ్లోబల్ స్పైసెస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్ ఏర్పాటవుతోంది. ఇండో-ఇజ్రాయెల్ టెక్నాలజీతో సాగులో సరికొత్త విధానాలు, సాంకేతికతను తీసుకొస్తూ రూ. 10.69కోట్ల అంచనా వ్యయంతో 26 ఎకరాల విస్తీర్ణంలో నెకరికల్లులో ఉద్యానవన ఉత్పత్తి కేంద్రానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నూరేళ్ల తరువాత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వేలో భాగంగా జగనన్న భూహక్కు మరియు జగనన్న భూ రక్ష కార్యక్రమం ద్వారా 107 గ్రామాల్లో 5,35,866 ఎకరాల్లో రీసర్వే పూర్తి చేసి 2,72,000 హద్దు రాళ్ళు ఏర్పాటు, 88,542 మంది లబ్ధిదారులకు భూహక్కు పత్రాల జారీ చేసింది. ఇప్పటి వరకు 97 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.జిల్లా వ్యాప్తంగా 32,624 మంది లబ్ధిదారులకు 90,864 ఎకరాల భూమి యాజమాన్య హక్కు పత్రాలు ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించనున్నారు. నిషేధిత జాబితా నుండి చుక్కల భూములు మరియు సెక్షన్ 22 ఏ క్రింద నమోదైన భూముల తొలగింపు, పేదలకు అసైన్డ్, ఇనామ్, లంక భూములు, భూ కొనుగోలు పథకం క్రింది ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేసిన భూములకు వర్తించనున్నాయి. రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ. 278.28 కోట్ల వ్యయంతో పెదకూరపాడు వద్ద బ్రిడ్జి నిర్మాణంతో పాటు 6 రహదారుల పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. రూ.412.36 కోట్ల వ్యయంతో మాచర్ల - దాచేపల్లి (జాతీయ రహదారి నం. 167డి), నాగార్జున సాగర్- దావులపల్లి (జాతీయ రహదారి నం, 565), వాడరేవు - పిడుగురాళ్ల (జాతీయ రహదారి నం. 167 అ), కొండమోడు - పేరేచర్ల (జాతీయ రహదారి నం. 167 అప) పరిధిలో 220.61. కి. మీ నిడివితో 4 జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఈ 54 నెలల కాలంలో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ పథకాల రూపంలో రూ.8,812 కోట్ల ప్రత్యక్ష ప్రయోజనం కలిగించింది. నగదు లబ్ధి(డీబీటీ) అందించటమే కాకుండా నాన్ డిబీటీ క్రింద రూ. 3,087 కోట్లు వెరసి డీబీటీ, నాన్ డిబీటీల ద్వారా 36,12,980 మందికి అక్షరాల రూ.11,900 కోట్ల లబ్ధి చేకూర్చింది.

### మాచర్ల, వినుకొండలకు తాగునీరు

ఈ పథకానికి నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్‌టిఆర్) మీదుగా నాలుగు కి.మీ పైప్‌లైన్ వేయాల్సిన అవసరం ఉన్నందున పర్యావరణ, అటవీ అనుమతులలో జాప్యం కారణంగా గత కొన్ని దశాబ్దాలుగా ప్రాజెక్ట్ ఆలస్యమైంది. ప్రతిపాదిత ప్రాజెక్టు గంగలగుంట రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉన్నందున ఈ ఏడాది మేలో జాతీయ వన్యప్రాణి బోర్డు ఈ ప్రాజెక్టుకు అనుమతి మంజూరు చేసింది. కరువు ప్రాంత ప్రజల కష్టాలను తీర్చేందుకు లిఫ్ట్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి గతంలో కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రిని కలిశారు. నాగార్జునసాగర్ సమీపంలో కృష్ణానదిలో కలిపే వరికపూడిసెల వాగు నుంచి నీటిని ఎత్తిపోసేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రతిపాదించారు. మాచర్ల, వినుకొండ ప్రాంతాల ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడమే కాకుండా దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించడం ఈ పథకం లక్ష్యం. వెల్దుర్తి మండలంలోని ఏడు గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడంతోపాటు.. దాదాపు 25 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు వాగు నుంచి 280 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయడమే లక్ష్యంగా ఫేజ్-1లో దాదాపు రూ.350 కోట్లతో ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. వాగు నుంచి నీటిని ఎత్తిపోసేందుకు పంప్‌హౌస్‌ను ఏర్పాటు చేయనున్నారు.కేంద్రం నుంచి వన్యప్రాణుల అనుమతులు పొందేందుకు, పర్యావరణ, ఇతర అనుమతులతో పాటు ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు జగన్ మోహన్ రెడ్డి సహకరించారు. 70 ఏళ్ల క్రితమే ప్రాజెక్టును ప్రతిపాదించి ఆయా ప్రభుత్వాలు శంకుస్థాపన చేసినా అనుమతులు రాకపోవడంతో ప్రాజెక్టు కాగితాల్లోనే మిగిలిపోయింది. పైగా పల్నాడు ఎగువ ప్రాంతంలో నివసించే ప్రజలు తాగునీరు, సాగునీటి అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్నారు.

# భరోసా లేని బతుకులు



(మూడోపేజీ తరువాయి)

వీరి సంక్షేమానికి ప్రత్యేకంగా కార్మిక బోర్డ్ ఉంది. దీనికి ప్రతి కార్మికుడి నుంచి సభ్యత్వ రుసుం వసూలు చేస్తున్నారు. వీరి తరపున ప్రభుత్వాలు ప్రీమియం చెల్లిస్తున్నాయి. ఇలా.. పోగైన మొత్తాలు వేలకోట్లలో చేరాయి. ఈ ఖాతాల నుంచి తమకు చట్టబద్ధంగా అందాల్సిన ఆర్థిక ప్రయోజనాల కోసం పోరాడే సామర్థ్యం, ఆలోచన కార్మికులుండడంలేదు. కార్మిక సంఘాలు కూడా గతకొన్నేళ్ళుగా జవసత్వాలు కోల్పోయాయి. దీంతో దేశంలోనే వ్యవసాయం తర్వాత ఎక్కువ సంఖ్యలో ఉపాధి కల్పిస్తున్న ప్రధాన రంగంలో కార్మికులు తీవ్ర అభద్రతాభావంతో కొట్టుమిట్టాడుతున్నారు.

దేశంలో అసంఘటిత రంగంలో 34కోట్ల మంది కార్మికులుంటే వీరిలో 17కోట్ల మంది భవన నిర్మాణ కార్మికులే. వీరిలో తాపీమేస్త్రీలు, వడ్రంగులు, పెయింటర్లు, సెంట్రింగ్, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, మట్టిపనివారు ఇలా నైపుణ్యంతో సంబంధంలేకుండా వివిధ విభాగాల్లో కనీస పరిజ్ఞానం కలిగినవారున్నారు. వీరంతా ఈ భవన నిర్మాణ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి నెలవారీగా పనులుండవు. ఏ రోజు పని చేస్తే ఆ రోజు వేతనం మాత్రమే లభిస్తుంది. మేస్త్రిల అదుపాజ్ఞలకు లోబడే వీరికి ఉపాధి అందుబాటులో ఉంటుంది. పురుషులు, మహిళలన్న తేడా లేకుండా సామర్థ్యం ఉన్న ప్రతి వారికి ఈ రంగంలో పని లభిస్తుంది. నైపుణ్యం కలిగిన మేస్త్రిలకు, నైపుణ్యంలేని కార్మికులకు వేతనాల్లో పెద్దగా వ్యత్యాసం కూడా ఉండదు. అయితే ప్రతి ఒక్కరు ఒళ్ళొంచి ఎండలో కష్టించి పనిచేయాల్సిందే. ఏళ్ళ తరబడి ఇదే పనిలో కొనసాగుతున్నా వీరి జీవితాలిప్పటికీ దుర్భరంగానే ఉన్నాయి. వీరికి సామాజిక భద్రతా పథకాలు అందుబాటులో లేవు.

కార్మిక చట్టాలేవీ వీరికి వర్తించవు. ప్రతి కూల పరిస్థితుల్లోనూ పని చేయక తప్పదు. పని ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలకు గురౌతున్నారు. గాయాలపాలౌతున్నారు. కొన్ని సందర్భాల్లో అవయవాలు కోల్పోతున్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖ సర్వే నివేదిక మేరకు అసంఘటితరంగంలోని భవన నిర్మాణ కార్మికుల్లో 79శాతం మంది అక్షరాస్యులే. అయితే వీరెవరికీ ఇండియన్ ఫ్యాక్టరీస్ యాక్ట్ 1948పై కనీస అవగాహనలేదు. అలాగే ఈచట్టం మేరకు గరిష్టంగా 8గంటలు మాత్రమే పనిచేయాలన్న నిబంధన వీరెవరికి అమలు కావడంలేదు. ఈ కార్మికుల్లో 59శాతం మంది హిందువులే ఉన్నారు. వీరిలోనూ 61శాతం మంది వివాహితులు. 39శాతం మంది పెళ్లికాని యువతీయువకులే. వీరిలో 81శాతం కుటుంబాలకు వీరి సంపాదనే ప్రధాన జీవనాధారం. ఆ కుటుంబాల్లో వీరొక్కరు మాత్రమే రోజువారి వేతనాలు పొందుతున్నారు.

పని పరిస్థితులు ఈ భవన నిర్మాణరంగ కార్మికుల్లో తీవ్రస్థాయి అనారోగ్యానికి దారి తీస్తున్నాయి. ఈ కార్మికుల్లో 21శాతం మంది ఊపిరితిత్తుల సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. 28 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. అయినా వీరి నెల సగటు ఆదాయం 4,956రూపాయలు మాత్రమే. వీరిలో 53శాతం మంది ధూమపానం చేస్తున్నారు. వీరిలో అత్యధికులు దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలు, క్రానిక్ బ్రాంకైటీస్, గుండె జబ్బుల సమస్యలకు గురౌతున్నారు. 37శాతం మంది మద్యపానానికి అలవాటుపడ్డారు. వీరిలో 73శాతం మంది చిన్న చిన్న ఒకే గదున్న ఇళ్ళల్లో జీవనం సాగిస్తున్నారు. ఈ కార్మికుల్లో 88.2శాతం మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతున్నారు.

నిర్మాణరంగంలో కీలకమైన ఇసుక, సిమెంట్, ఇనుము, రంగులు, ఇతర సరంజామా ధరల పెరుగుదల లేదా తరుగుదలతో వీరికెలాంటి సంబంధంలేదు. వీరికి నిర్దేశించిన వేతనాన్ని మాత్రమే యజమాని చెల్లిస్తాడు. అందులోనూ వీరి 20శాతం వీరికి పని కల్పించిన మేస్త్రికి కమీషన్‌గా ముట్టజెప్పుకోవాలి. అలాగని ప్రతిరోజు క్రమం తప్పకుండా పని ఉంటుందన్న భరోసా లేదు. చిన్న పాటి అనారోగ్యానికి గురైనా పనికి వెళ్లే శక్తిసామర్థ్యాలుండవు. ఇంట్లోనే విశ్రాంతి తీసుకోవాలి. ఈ దశలో వీరికి రోజు గడవడం కూడా కష్టంగా మారుతుంది.

ఇలాంటి సందర్భాల్లో ప్రావిడెంట్ ఫండ్‌లు, ఇఎస్ఐల ద్వారా కార్మికుల్ని ఆదుకోవాలని చట్టాలు స్పష్టంగా నిర్దేశిస్తున్నాయి. ఆఖరకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతా నుంచి కొంతమొత్తం రుణంగా ఇవ్వాలన్నా సంబంధిత అధికారులు సమ్మతించడంలేదు. వందల సార్లు కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగి వేసారి ఆ ప్రతిపాదనను కార్మికులు విరమించుకోవాల్సొస్తోంది. అత్యధిక సంఖ్యలో ఉపాధి కల్పిస్తున్నరంగాలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలి. భవన నిర్మాణ కార్మికులందర్నీ సంఘటిత రంగంలోకి తీసుకురావాలి. కార్మిక సంక్షేమ బోర్డ్ పరిధిలోకి తేవాలి. 1949కార్మిక చట్టాన్ని వీరికి వర్తింపజేయాలి. ఉపాధి హామీ నిధిని ఏర్పాటు చేయాలి. కార్మికులకు ప్రమాదాలు జరిగిన సమయంలో నష్టానికనుగుణంగా పరిహారం చెల్లించాలి. ఈ రంగాన్ని వీలైనంతగా విస్తృతపర్చి పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ప్రభుత్వాలపై ఉందని నిపుణులు సూచిస్తున్నారు.


## KANAKADURGA FINANCE LIMITED

CIN : U65921AP1994PLC018605
Reg Office;54-9-23, 100 Feet Road, Auto Nagar, Vijayawada, A.P-520007
Email:cs@kanakadurgafinance.com Ph No.08666789901.

**Statement of Unaudited Financial Results for the half year ended 30th September, 2023**

Rs.in lakhs

| Sl. No | Particulars | Quarter ended | | | Half Year ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 30.09.2023 (Unaudited) | 30.06.2023 (Unaudited) | 30.09.2022 (Unaudited) | 30.09.2023 (Unaudited) | 30.09.2022 (Unaudited) | 31.03.2023 (Audited) |
| 1 | Total Income from Operations (Net) | 3,332.26 | 2,968.21 | 2,803.51 | 6,300.47 | 5,411.35 | 11,756.35 |
| 2 | Net Profit / (Loss) for the period before (Tax and Exceptional items ) | 406.38 | 184.34 | 16.93 | 590.72 | 72.30 | 524.55 |
| 3 | Net Profit / (Loss) for the period after Tax | 302.82 | 140.79 | 12.67 | 443.61 | 54.11 | 369.67 |
| 4 | Total Comprehensive Income for the period/year | - | - | - | - | - | 26.34 |
| 5 | Paid up Equity Share Capital | 1,521.72 | 1,521.72 | 1,521.72 | 1,521.72 | 1,521.72 | 1,521.72 |
| 6 | Other equity (Reserve excluding Revaluation Reserves) | 6,765.42 | 6,462.61 | 5,979.93 | 6,765.42 | 5,979.93 | 6,321.82 |
| 7 | Securities premium account | 3,314.47 | 3,314.47 | 3,314.47 | 3,314.47 | 3,314.47 | 3,314.47 |
| | Networth | 11,601.61 | 11,298.80 | 10,816.12 | 11,601.61 | 10,816.12 | 11,158.01 |
| | Debt equity ratio | 4.06 | 3.93 | 3.95 | 4.06 | 3.95 | 4.13 |
| | Interest Service Coverage Ratio | 1.28 | 1.21 | 1.03 | 1.28 | 1.03 | 1.16 |

**Note:** The above is an extract of the detailed format of quarterly financial results filed with the BSE under Regulation 52 of the LODR Regulations. The full format of the quarterly financial results are available on the **www.bseindia.com** and **www.kanakurgafinance.com**

For **Kanakadurga Finance Limited**
Sd/-
**S.Jayaprakash Narayana Chowdary**
Managing Director & CFO

**Place: Vijayawada**
**Date : 14.11.2023**


### 74వ టీబీ సీల్ సేల్ ప్రచారం ప్రారంభం



**అమరావతి, ఆంధ్రప్రభ:** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మంగళవారం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 74వ టీబీ సీల్ సేల్ ప్రచారాన్ని ప్రారంభించారు. టీబీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. జయకర్ బాబు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీబీ నిలువరించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో తమ జిల్లా శాఖలు నిర్వహిస్తున్న పాత్రను వివరించారు. రాష్ట్రంలో జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమం అమలుతో పాటు టిబి అసోసియేషన్ ఆఫ్ ఇండియా(న్యూఢిల్లీ) నుండి అందుకున్న ప్రతిష్టాత్మక 'ఖుషీ రామ్ షీల్డ్' అవార్డుపై టీబీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధికారులను గవర్నర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టీబీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధికారులు పాల్గొన్నారు.

# మైనారిటీలకు కేంద్రం పెద్దపీట




**అమరావతి, ఆంధ్రప్రభ:** కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం మైనారిటీలకు పెద్దపీట వేసిందని జాతీయ మోర్చా మహిళా నాయకురాలు డాక్టర్ జాఫ్రిన్ మెహజా బిన్ చెప్పారు. జాతీయ మైనారిటీ మోర్చా పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విజయవాడ వచ్చిన ఆమె మంగళవారం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో మైనారిటీ మోర్చా నేతలను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ దశాబ్దాలుగా పరిష్కారం కాని మైనారిటీల సమస్యలకు ప్రధాని మోడీ పరిష్కరించారన్నారు. త్రిపుల్ తలాక్ బిల్లు ఆమోదం, మొహరం సందర్భంగా ఉచిత హాజ్‌యాత్ర, మహిళా రిజర్వేషన్ బిల్లు సహా అటు మైనారిటీ, ఇటు ఇతర వర్గాలకు చెందిన మహిళలకు ఎంతో మేలు చేసినట్లు కొనియాడారు. అందుకే మైనారిటీ మహిళలు నరేంద్ర మోడీ వెనుక నడుస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్క మహిళ మోడీకి కృతజ్ఞతగా అండగా నిలబడాలని ఆమె పిలుపిచ్చారు. ఇప్పటికే అస్సాం, త్రిపుర, ఒడిశా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొంటూ మోడీకి కృతజ్ఞతగా మైనారిటీ మహిళలతో రాష్ట్రకార్యాలయంలో సంతకాల సేకరణ చేపట్టారు. గతంలో మైనారిటీ మోర్చా ఇన్‌చార్జిగా వ్యవహరించిన ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కార్యదీక్షను ఈ సందర్భంగా ఆమె శ్లాఘించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో మోడీజీ శుక్రియా అంటూ వినతి పత్రాలు అందజేశారు. మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా, కార్యదర్శి యాస్మిన్, జాతీయ మైనార్టీ మోర్చా సుఫీ సంవాద్ చైర్మన్ సయ్యద్ అబ్రార్ అహ్మద్, సయ్యద్ కరీముల్లా, ఖాజా ఆలీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వ్యవసాయ వృద్ధిరేటులో దేశంలోనే 6వ స్థానంలో రాష్ట్రం



**విశాఖపట్నం, ప్రభన్యూస్ బ్యూరో:** చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం -6.5శాతం ప్రతికూల వ్యవసాయ వృద్ధి రేటు నమోదు చేస్తే జగన్మోహన్ రెడ్డి పాలనలో 8.2శాతం పెరుగుదల నమోదు చేసిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా మంగళవారం పలు అంశాలపై స్పందించారు. చంద్రబాబు హయాంలో 2018-19 సంవత్సరంలో వ్యవసాయ వృద్దిరేటులో దేశంలో 27వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2021-22 లో జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏకంగా 6వ స్థానానికి ఏగబాకిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలన్నప్రశ్నకు ఇదో సమాధానమని అన్నారు.కారంచేడు 145వ పోలింగ్ బూత్ లో బీజేపీకి పడిన 6 ఓట్లలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఓటు ఉందా అన్న అనుమానం వ్యక్తమవుతోందని ఆమె పార్టీకే చెందిన అభ్యర్థికి పురందేశ్వరి ఓటు వేయలేదేమోనని అనిపిస్తోందని అన్నారు.

### నేటి నుంచి ఐసెట్ తుది విడత కౌన్సెలింగ్

**అమరావతి,ఆంధ్రప్రభ:** ఏపీలోనిపీజీ కళాశాల ల్లోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్ తుది విడత కౌన్సెలింగ్‌ను నేటి నుంచి ఈ నెల 23 వరకు వరకు నిర్వహించనున్నారు. నేటి నుంచి ఈ నెల 17 మధ్య రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 16 నుంచి 18 వరకు ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తయిన వారు కోర్సులు, కళాశాలల ఎంపిక కోసం ఈ నెల 17 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. వెబ్‌ఆప్షన్లు మార్చుకునేందుకు ఈ నెల 20న అవకాశం కల్పించారు. ఇక ఈ నెల 22న సీట్లను కేటాయించనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 23వ తేదీ లోపు సంబంధిత కళాశాలలో రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

#### కావాల్సిన డాక్యుమెంట్లు..

ఏపీ ఐసెట్ 2023 హాల్‌టికెట్, ఏపీ ఐసెట్ 2023 ర్యాంకు కార్డు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టీసీ), డిగ్రీ మార్కుల మెమో, ప్రొవిజనల్ సర్టిఫికేట్, ఇంటర్ లేదా డిప్లొమా మార్కుల మెమో, పదోతరగతి మార్కుల మెమో, 9వ తరగతి నుంచి డిగ్రీ వరకు స్టడీ సర్టిఫికేట్లు, రెసిడెన్స్ సర్టిఫికేట్ ఇన్‌కమ్ సర్టిఫికేట్, కుల ధ్రువీకరణ సర్టిఫికేట్, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్, లోకల్ సర్టిఫికేట్, ఎన్‌సీసీ/ సీఏపి, మైనార్టీ అభ్యర్థులు సంబంధిత సర్టిఫికేట్లు కలిగి ఉండాలి.


## Balaji Agro Oils Limited

(CIN: L15143AP1994PLC017454)
నమోదిత కార్యాలయం : 74-2-19, ఓల్డ్ చెక్‌పోస్ట్ సెంటర్, కృష్ణానగర్, విజయవాడ-520 007

**30 సెప్టెంబరు, 2023 తో ముగిసిన అర్థ సంవత్సరం కొరకు స్టాండ్‌అలోన్ ఆడిట్ చేయని ఫలితాల యొక్క నివేదిక**

రూ.లక్షలలో

| క్ర. సం. | వివరములు | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన ఆరు నెలలు | | ముగిసిన సం॥ |
|---|---|---|---|---|---|---|---|
| | | 30-09-2023 ఆడిట్ చేయనివి | 30-06-2023 ఆడిట్ చేయనివి | 30.09.2022 ఆడిట్ చేయనివి | 30.09.2023 ఆడిట్ చేయనివి | 30.09.2022 ఆడిట్ చేయనివి | 31-03-2023 (ఆడిట్ చేసినవి) |
| 1 | కార్యకలాపాల నుండి రాబడి | | | | | | |
| | ఎ) కార్యకలాపాల నుండి రాబడి (నికరం) | 2009.30 | 3981.56 | 2550.77 | 5990.86 | 8437.71 | 14302.32 |
| | బి) ఇతర ఆదాయం | 145.05 | 16.07 | 2.72 | 161.12 | 32.49 | 355.41 |
| | మొత్తం రాబడి | 2154.35 | 3997.63 | 2553.49 | 6151.98 | 8470.20 | 14657.73 |
| 2 | వ్యయాలు : | | | | | | |
| | ఎ) వినియోగించిన మెటీరియల్స్ యొక్క వ్యయం | 1539.85 | 3661.93 | 2145.91 | 5201.78 | 6919.02 | 12072.50 |
| | బి) స్టాక్ ఇన్ ట్రేడ్ యొక్క కొనుగోళ్ళు | 119.91 | 4.85 | 54.77 | 124.76 | 207.84 | 359.44 |
| | సి) పూర్తి చేసిన సరుకులు, పురోగతిలో ఉన్న పని మరియు స్టాక్ ఇన్ ట్రేడ్ యొక్క ఇన్వెంటరీలలో మార్పులు | 9.80 | -123.63 | -81.95 | -113.83 | 430.16 | -211.30 |
| | డి) ఉద్యోగుల ప్రయోజన వ్యయాలు | 88.79 | 81.42 | 98.48 | 170.21 | 198.08 | 420.96 |
| | ఇ) ఆర్థిక ఖర్చులు | 37.96 | 43.36 | 30.12 | 81.32 | 73.02 | 160.38 |
| | ఎఫ్) తరుగుదల మరియు అమార్టైజేషన్ వ్యయాలు | 31.78 | 32.45 | 35.35 | 64.23 | 70.58 | 143.76 |
| | జి) ఇతర వ్యయాలు | 317.52 | 337.24 | 163.45 | 654.76 | 617.69 | 1593.97 |
| | మొత్తం వ్యయాలు | 2145.61 | 4037.62 | 2610.03 | 6183.23 | 8516.39 | 14539.71 |
| 3 | లాభం మినహాయించబడగిన మరియు అసాధారణ ఐటంలు మరియు పన్నుకు ముందు | 8.74 | -39.99 | -56.54 | -31.25 | -46.19 | 118.02 |
| 4 | మినహాయింపదగిన ఐటంలు | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 5 | లాభం అసాధారణ ఐటంలు మరియు పన్నుకు ముందు | 8.74 | -39.99 | -56.54 | -31.25 | -46.19 | 118.02 |
| 6 | అసాధారణ ఐటంలు | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 7 | లాభం పన్నుకు ముందు | 8.74 | -39.99 | -56.54 | -31.25 | -46.19 | 118.02 |
| 8 | పన్ను వ్యయాలు | | | | | | |
| | ప్రస్తుత పన్ను | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 25.39 |
| | వాయిదా పన్ను | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 6.27 |
| | మొత్తం పన్ను వ్యయాలు | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 31.66 |
| 9 | నికర లాభం / నష్టం కొనసాగుతున్న కార్యకలాపాల నుండి | 8.74 | -39.99 | -56.54 | -31.25 | -46.19 | 86.36 |
| 10 | లాభం / నష్టం నిలిపివేసిన కార్యకలాపాల నుండి పన్నుకు ముందు | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 11 | నిలిపివేసిన కార్యకలాపాల యొక్క పన్ను వ్యయం | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 12 | నికర లాభం / నష్టం నిలిపివేసిన కార్యకలాపాల నుండి పన్ను తరువాత | 8.74 | -39.99 | -56.54 | -31.25 | -46.19 | 86.36 |
| 13 | లాభం / నష్టం కాలానికి మైనారిటీ వడ్డీకి ముందు | 8.74 | -39.99 | -56.54 | -31.25 | -46.19 | 86.36 |
| 14 | అనుబంధాల యొక్క లాభం / నష్టం యొక్క వాటా | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 15 | మైనారిటీ వడ్డీ యొక్క లాభం / నష్టం | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 16 | కాలానికి నికర లాభం / నష్టం | 8.74 | -39.99 | -56.54 | -31.25 | -46.19 | 86.36 |
| 17 | ఇతర సమగ్ర ఆదాయం ఐటంలు లాభం & నష్టానికి తిరిగి వర్గీకరించబడవు (ఎ) డిఫైన్డ్ బెనిఫిట్ ప్లాన్స్ యొక్క రీమెజర్‌మెంట్ | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| | ఐటంలకు సంబంధించిన పన్ను పి & ఎల్ నకు వర్గీకరించబడదు | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 18 | మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి | 8.74 | -39.99 | -56.54 | -31.25 | -46.19 | 86.36 |
| 19 | ఈక్విటీ వాటా మూలధనం యొక్క వివరాలు చెల్లించబడిన ఈక్విటీ వాటా మూలధనం | 1057.71 | 1057.71 | 1057.71 | 1057.71 | 1057.71 | 1057.71 |
| | ఈక్విటీ వాటా మూలధనము యొక్క ముఖ విలువ | 10 | 10 | 10 | 10 | 10 | 10 |
| 20 | రిజర్వులు రీ వాల్యుయేషన్ రిజర్వులు మినహా | | | | 1504.80 | 1389.42 | 1536.05 |
| 21 | ప్రతి ఈక్విటీ వాటా ఆర్జనలు కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల నుండి ప్రతి వాటాకు బేసిక్ ఆర్జనలు / నష్టం | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.82 |
| | కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల నుండి ప్రతి వాటాకు డైల్యూటెడ్ ఆర్జనలు / నష్టం | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.82 |

**30 సెప్టెంబరు, 2023తో ముగిసిన ఆరు నెలలు / అర్థ సంవత్సరం కొరకు సెగ్మెంట్ వారీగా రెవిన్యూ, ఫలితాలు మరియు వినియోగించిన మూలధనం**

రూ.లక్షలలో

| క్ర. సం. | వివరములు | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన 9 నెలలు | | ముగిసిన సం॥ |
|---|---|---|---|---|---|---|---|
| | | 30-09-2023 ఆడిట్ చేయనివి | 30-06-2023 ఆడిట్ చేయనివి | 30-09-2022 ఆడిట్ చేయనివి | 30-09-2023 ఆడిట్ చేయనివి | 30-09-2022 ఆడిట్ చేయనివి | 31-03-2023 (ఆడిట్ చేసినవి) |
| 1 | సెగ్మెంట్ రెవిన్యూ | | | | | | |
| | (ఎ) సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ డివిజన్ | 1511.90 | 1793.71 | 1432.18 | 3305.61 | 4690.25 | 9158.61 |
| | (బి) విద్యుత్ డివిజన్ | 0.00 | 101.16 | 138.20 | 101.16 | 591.35 | 1049.93 |
| | (సి) స్టీల్ డివిజన్ | 0.00 | 26.57 | 256.72 | 26.57 | 667.48 | 706.56 |
| | (డి) రైస్ డివిజన్ | 604.51 | 2456.13 | 806.67 | 3060.64 | 3039.32 | 5126.66 |
| | మొత్తం రెవిన్యూ | 2116.41 | 4377.57 | 2633.77 | 6493.98 | 8988.40 | 16041.76 |
| | తీసివేయగా: అంతర్గత సెగ్మెంట్ రెవిన్యూ | 107.11 | 396.01 | 83.00 | 503.12 | 550.69 | 1739.44 |
| | నికర మొత్తం రెవిన్యూ | 2009.30 | 3981.56 | 2550.77 | 5990.86 | 8437.71 | 14302.32 |
| 2 | సెగ్మెంట్ ఫలితాలు | | | | | | |
| | (ఎ) సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ డివిజన్ | 5.01 | -43.81 | 29.26 | -38.80 | 90.02 | 173.07 |
| | (బి) విద్యుత్ డివిజన్ | -2.46 | -10.84 | -42.91 | -13.30 | 0.00 | -81.42 |
| | (సి) స్టీల్ డివిజన్ | -0.37 | -9.25 | -28.92 | -9.62 | -64.94 | -207.94 |
| | (డి) రైస్ డివిజన్ | 6.56 | 23.91 | -14.16 | 30.47 | -26.23 | 234.31 |
| | మొత్తం | 8.74 | -39.99 | -56.73 | -31.25 | -46.38 | 118.02 |
| | కేటాయించబడని వ్యయం | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| | లాభం పన్నుకు ముందు | 8.74 | -39.99 | -56.73 | -31.25 | -46.38 | 118.02 |
| | పన్ను కొరకు ఏర్పాటు | 0 | 0 | 0 | 0 | 0 | 25.39 |
| | వాయిదా పన్ను | 0 | 0 | 0 | 0 | 0 | 6.27 |
| | నికర లాభం | 8.74 | -39.99 | -56.73 | -31.25 | -46.38 | 86.36 |
| 3 | సెగ్మెంట్ ఆస్తులు | | | | | | |
| | (ఎ) సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ డివిజన్ | 4261.12 | 3057.67 | 2531.39 | 4261.12 | 2531.39 | 3506.90 |
| | (బి) విద్యుత్ డివిజన్ | 1672.79 | 1676.87 | 2003.31 | 1672.79 | 2003.31 | 2012.75 |
| | (సి) స్టీల్ డివిజన్ | 197.26 | 197.74 | 394.31 | 197.26 | 394.31 | 233.12 |
| | (డి) రైస్ డివిజన్ | 2563.34 | 2384.84 | 2003.41 | 2563.34 | 2003.41 | 2093.32 |
| | మొత్తం | 8694.51 | 7317.12 | 6932.42 | 8694.51 | 6932.42 | 7846.09 |
| | తీసివేయగా: అంతర్గత సెగ్మెంట్ ఆస్తులు | 1611.13 | 1258.37 | 1338.55 | 1611.13 | 1338.55 | 1337.18 |
| | నికర సెగ్మెంట్ ఆస్తులు | 7083.38 | 6058.75 | 5593.87 | 7083.38 | 5593.87 | 6508.91 |
| 4 | సెగ్మెంట్ అప్పులు | | | | | | |
| | (ఎ) సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ డివిజన్ | 2972.22 | 1773.79 | 1277.64 | 2972.22 | 1277.64 | 2179.21 |
| | (బి) విద్యుత్ డివిజన్ | 135.51 | 137.12 | 416.53 | 135.51 | 416.53 | 462.16 |
| | (సి) స్టీల్ డివిజన్ | 593.48 | 593.59 | 637.91 | 593.48 | 637.91 | 619.71 |
| | (డి) రైస్ డివిజన్ | 2362.02 | 2190.08 | 2093.09 | 2362.02 | 2093.09 | 1922.47 |
| | మొత్తం | 6063.23 | 4694.58 | 4425.17 | 6063.23 | 4425.17 | 5183.55 |
| | తీసివేయగా: అంతర్గత సెగ్మెంట్ అప్పులు | 1611.13 | 1258.37 | 1338.55 | 1611.13 | 1338.55 | 1337.18 |
| | నికర సెగ్మెంట్ అప్పులు | 4452.10 | 3436.21 | 3086.62 | 4452.10 | 3086.62 | 3846.37 |
| 5 | వినియోగించిన మూలధనం | | | | | | |
| | (ఎ) సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ డివిజన్ | 1288.90 | 1283.88 | 1253.75 | 1288.90 | 1253.75 | 1327.69 |
| | (బి) విద్యుత్ డివిజన్ | 1537.28 | 1539.75 | 1586.78 | 1537.28 | 1586.78 | 1550.59 |
| | (సి) స్టీల్ డివిజన్ | -396.22 | -395.85 | -243.60 | -396.22 | -243.60 | -386.59 |
| | (డి) రైస్ డివిజన్ | 201.32 | 194.76 | -89.68 | 201.32 | -89.68 | 170.85 |
| | మొత్తం | 2631.28 | 2622.54 | 2507.25 | 2631.28 | 2507.25 | 2662.54 |

గమనిక :- (1) 30 సెప్టెంబరు, 2023 తో ముగిసిన అర్థ సంవత్సరం కొరకు పైన తెలిపిన ఆడిట్ చేయని ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 నవంబరు, 2023న జరిగిన వారి సమావేశం వద్ద డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
(2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క క్లాజ్ 33 యొక్క నిబంధనలననుసరించి అవసరమైన విధంగా 30 సెప్టెంబరు, 2023తో ముగిసిన అర్థ సంవత్సరం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు సంస్థాగత ఆడిటర్లచే పరిమిత సమీక్ష చేపట్టబడినవి.

Place: Vijayawada.
Date: 14-11-2023

For Balaji Agro Oils limited
Sd/-
**V.Suraj Kumar**
Joint Managing Director

# TATA CAPITAL HOUSING FINANCE LIMITED

Contact Add: 11th Floor, Tower A, Peninsula Business Park, Ganpatrao Kadam Marg, Lower Parel, Mumbai – 400013 Contact No. (022) 61827414, (022) 61827375

## POSSESSION NOTICE (FOR IMMOVABLE PROPERTY)

(As per Rule 8(1) of the Security Interest Enforcement Rules, 2002)

Whereas, the undersigned being the Authorized Officer of the **TATA Capital Housing Finance Limited**., under the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 and in exercise of powers conferred under section 13(12) read with rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002, issued a demand notice dated as below calling upon the Borrowers to repay the amount mentioned in the notice within 60 days from the date of the said notice.

The borrower, having failed to repay the amount, notice is hereby given to the borrower, in particular and the public, in general, that the undersigned has taken Possession of the property described herein below in exercise of powers conferred on him under section 13(4) of the said Act read with rule 8 of the said Rules.

The borrower, in particular, and the public in general, are hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the TATA Capital Housing Finance Limited, for an amount referred to below along with interest thereon and penal interest, charges, costs etc. from date of demand notice.

The borrower's attention is invited to provisions of sub-section (8) of Section 13 of the Act, in respect of time available, to redeem the secured assets.

| Sl. No. | Loan Account No. | Name of Obligor(s)/Legal Heir(s)/ Legal Representative(s) | Amount & Date of Demand Notice | Date of Possession U/s.13(4) |
|---|---|---|---|---|
| 1 | TCHHL0833000100107489 & TCHIN0833000100108342 | Mr Shaik Mahaboob Basha as Borrower, Mrs Shaik Farida ( Co-Borrower) | As on 11-08-2023 an amount of Rs. 1930607/- (Rupees Nineteen Lakh Thirty Thousand Six Hundred Seven Only) | 13th November, 2023 |

**Description of Secured Assets/Immovable Properties:** All that the piece and parcel of newly constructed house in Sy.No.258 in Ward No.8 of Dhone Village and Mandal, Dhone Municipality, Kurnool District, Dhone Sub-Registration standing on the name of Mrs Shaik Farida vide Registered Sale Deed No.180/2022 and bounded as follows:- Sy.No.258 Extent 70 Sq.Yds Measurements: East-West: 5 Yards, North-South: 14 Yards. **Boundaries:- East:** Site of E.Mohan, **West:** Site of Satyaraju, **North:** Site of M.Venkatalakshmamma, **South:** Road.

**Place: Kurnool**
**Date: 15th November, 2023**

**Sd/- Authorised Officer**
**For Tata Capital Housing Finance Limited**

# Indian Overseas Bank

Banjara Hills Branch

# 8-2-418, Ground Floor, Krishnamma House, Road No.7, Banjara Hills, Hyderabad-500034. Phone No.040-23421555, Mobile : 8144255247, E-Mail : iob2220@iob.in

## PUBLIC NOTICE FOR E-AUCTION FOR SALE OF IMMOVABLE PROPERTIES

**Sale of immovable property mortgaged to Bank under securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 (No.54 of 2002)**

where as the Authorized Officer of **Indian Overseas Bank** has taken possession of the following property pursuant to the notice issued under section 13 (2) of the security (Enforcement) Rules 2002 in the following loan account with right to sell the same on **"AS IS WHERE IS BASIS" and "AS IS WHAT IS BASIS"** for realization of Bank's dues plus interest & costs as detailed here under and whereas consequent upon failure to repay the dues, the undersigned in exercise of power conferred under section 13(4) of the said Act proposes to realize the Bank's dues by sale of the said property. The sale will be done by the undersigned through e-auction platform provided at the web portal **https://www.mstcwcommerce.com/auctionhome/ibapi**

**Name & Address of the Borrowers : Sri Vijender Ellora S/o Shiva Kumar Ellora, Address:** H.No.4-7-46/3/B, Maruthi Nagar, Rambagh, Attapur, Rajendra Nagar, Hyderabad 500048. **Also at : Address:** Flat No.101, First Floor, H R Residency, Plot No.162, Pillar No.270, Near University View Colony, Sy No.20/15, Kattedan Village, Rajendra Nagar, R R Dist. Telangana 500077

**Name & Address of the Mortgagors/Guarantors : Sri Vijender Ellora S/o Shiva Kumar Ellora. Address:** H.No.4-7-46/3/B, Maruthi Nagar, Rambagh, Attapur, Rajendra Nagar, Hyderabad 500048. **Also at : Address:** - Flat No.101, First Floor, H R Residency, Plot No.162, Pillar No.270, Near University View Colony, Sy No.20/15, Kattedan Village, Rajendra Nagar, R R Dist. Telangana 500077.

**Name & Address of the Guarantors :** Not applicable

**Date of NPA : 31.05.2021** **Date of Demand Notice : 04.09.2021**

**Dues claimed in Demand Notice : Rs.43,88,044.75 as on 03.09.2021** with further interest & costs

**Date of Possession Notice : 29.06.2022**

**Dues claimed in Possession Notice : Rs.45,63,665.75 as on 28.06.2022** with further interest & costs

*** Outstanding dues of Local self Government (Property Tax, Water Sewerage, Electricity Bills etc) : No claim has been received by the Bank**

**Schedule of Secured Assets :**

